2024(2)THCR

తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానము, హైదరాబాద్.

గౌరవనీయ న్యాయమూర్తి సూరేపల్లి నందా

రిట్ పిటిషన్ నెం. 13193 / 2021

తీర్పు తేదీ: 03.06.2024

పి. వెంకటేశ్వర్ రావు

వర్సెస్

యూనియన్ ఆఫ్ ఇండియా మరియు ఇతరులు

ఉత్తర్వులు :

పిటిషనర్ తరపున న్యాయవాది శ్రీ దామోదర్ ముంద్రా మరియు ప్రతివాది నెం.2 తరపు కంటోన్మెంట్ బోర్డు యొక్క గౌరవ స్టాండింగ్ కౌన్సెల్ శ్రీ కె. ఆర్. కోటేశ్వరరావు వాదనలు వినిపించారు.

ప్రతివాది నెం.1మరియు 3లను పిటిషనర్ అవసరం లేని పక్షాలుగా చూపించారు.

అభ్యర్దన:

2. పిటిషనర్ ఈ క్రింది విధంగా ప్రార్థిస్తూ కోర్టును ఆశ్రయించారు :

పికెట్, సికింద్రాబాద్ లో ఉన్న ప్లాట్ నెం.3/Aలోని ఇంటి నంబర్ 3 మరియు 4లకు సంబంధించి "చట్టప్రకారం GLR రిజిస్టర్ లో నమోదులను సరిచేయడం ద్వారా పిటిషనర్ పేరును GLR రిజిస్టర్ లో చేర్చాలని ప్రతివాదులను ఆదేశిస్తూ రిట్, ఉత్తర్వు లేదా ఆదేశాలు జారీ చేయడం కోసం ప్రత్యేకముగా రిట్ ఒఫ్ మాండమస్ జారీ చేయడం."

3. <u>పిటిషనర్ యొక్క కేసు, క్లుప్తంగా, ప్రస్తుత రిట్ పిటిషన్ కు మద్దతుగా దాఖలు చేసిన అఫిడవిట్ లో పిటిషనర్ చేసిన వాదనల ప్రకారం, ఈ క్రింది విధంగా ఉంది:</u>

a) ప్రతివాది నెం.1 మరియు 2 యొక్క అధికార పరిధిలో ఉన్న సికింద్రాబాద్, పికెట్ లోని ఇంటి నెం.3 &4లో దివంగత పి.గణేష్ రావు యొక్క చట్టబద్దమైన మొదటి తరగతి వారసుడిగా ప్రాంగణములో పిటిషనర్ నివసిస్తున్నారు మరియు ఉంటున్నారు. ఆ తర్వాత, పిటిషనర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని సర్వే నంబరు 481/247లోని ప్లాట్ నెం.3/A అంజనమ్మ కాంపౌండ్ లో భాగంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ పికెట్ లో ఉన్న 1194 (535+662) చదరపు గజాల భవనం నెంబరు 3,4 మరియు 14 తో కూడిన ప్రాంగణం నెం.4-21-03 కు సంబంధించి, తన తండ్రి పేరు మీద ఇంటి ఆవరణలో ఉన్న ఆస్తిని, తన పేరిట మార్చడం కోసం దరఖాస్తు చేసుకున్నారు.

b) అంతేకాకుండా, పిటిషనర్ యొక్క తండ్రి తన నిర్దేశిత స్థలంలో నివాస గృహ నిర్మాణానికి అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నారని, దీనికి అనుమతి మంజూరు కోసం పిటిషనర్ యొక్క తండ్రి W.P.No.22331/2014 ద్వారా కింద, ఈ కోర్టును ఆశ్రయించారని, కొన్ని అభ్యంతరాలతో నిర్మాణ దరఖాస్తును వెనక్కి పంపామని, వాటిని తిరిగి పరిశీలనకు సమర్పించాలని పిటిషనర్ తండ్రిని ఆదేశించారని, ఇందులోని 2వ ప్రతివాది దరఖాస్తును పరిగణనలోకి తీసుకొని చట్టప్రకారం అనుమతి మంజూరు చేయాలని ఆదేశించారు.

c) అయితే, పిటిషనర్ యొక్క తండ్రి అభ్యంతరాలతో సహా ప్రణాళికను తిరిగి సమర్పించిన తర్వాత కూడా, పిటిషనర్ యొక్క తండ్రి పేరు GLR రిజిస్టర్లో లేదని, అందువల్ల, అనుమతి మంజూరు చెయ్యలేమని పేర్కొంటూ, 2వ ప్రతివాది దానిని తిరిగి ఇచ్చారు. అప్పటి నుంచి పిటిషనర్ తండ్రి, పిటిషనర్ తాత అయిన పి.గురుస్వామినాయుడుకు చెందిన ప్లాట్ నెం.3/ఏ భూమికి సంబంధించి ఎలాంటి హక్కు

లేని ఎ.కాంతమ్మ పేర అక్రమంగా రాసిన జీఎల్ఆర్ రిజిస్టర్ రికార్డుల ప్లాట్ నెం.3/ఏలోని భూమికి సంబంధించి సవరణ కోసం అధికారులను అభ్యర్ధిస్తూనే ఉన్నారు.

d) పిటిషనర్ తన తండ్రి ద్వారా 2017 నుండి వివిధ ఉత్తర ప్రత్యుత్తరాలతో ఒప్పించడానికి ప్రయత్నిస్తున్నారు, కాని 2 వ ప్రతివాది 1988 వరకు అందుబాటులో ఉన్న మరియు ధృవీకరించిన నిజమైన యజమానులకు సంబంధించిన అసలు పేర్లను పొందుపరచడములో విఫలమయ్యారు. 2వ ప్రతివాదికి అనేక విజ్ఞప్తులు చేసినప్పటికీ చట్టవిరుద్ధంగా సవరణను నిలిపివేశారు. అందుకే ఈ రిట్ పిటిషన్.

రికార్డులను పరిశీలించాను.

4. ప్రతివాది నెం.2 దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్ ఈ క్రింది విధంగా ఉంది:

a) పిటిషనర్ తండ్రికి 28.05.2014న 2వ ప్రతివాది బోర్డు CEO ఒక లేఖ జారీ చేశారు, ఇందులో, పిటిషనర్ యొక్క తండ్రికి పాత పద్దతిలో ప్రధానం చేసి ఉన్న ఆస్తికి సంబంధించి స్వాధీనపు హక్కుదారుగా కలిగి ఉన్నట్టు నమోదు చేయలేదని, పిటిషనర్ తండ్రి క్లెయిమ్ చేసిన ఆస్తి నమోదు చేసిన విస్తీర్ణంతో సరిపోవడం లేదని పేర్కొన్నారు, అందువల్ల పిటిషనర్ యొక్క తండ్రి ప్రణాళికను తిరిగి సమర్పించడం కొరకు, పై పరిశీలనలను పాటించాలని సలహా ఇవ్వబడింది.

b) అంతేకాక, పిటిషనర్ తండ్రి అన్ని సంగతులను 2వ ప్రతివాది దృష్టికి తీసుకువెళ్లి, సంబంధిత పత్రాలను జతచేస్తూ ఎటువంటి వినతి పత్రమును సమర్పించలేదు. W.P.No.22331/2014 లో ఈ కోర్టు ఆదేశించిన విధంగా, GLR లో నమోదైన విస్తీర్ణంతో సహా అన్ని సంఘటనలు మరియు మారిన పరిస్థితులను దృష్టిలోకి తీసుకురావడానికి పిటిషనర్ ఎటువంటి స్వతంత్ర

దరఖాస్తును సమర్పించలేదు మరియు తరువాత 02.03.2021 న 2 వ ప్రతివాదికి 539 చదరపు గజాల భూమిపై హక్కును కోరుతూ వినతి పత్రం సమర్పించారు, ఇది H.No 4 యొక్క GLR లో పేర్కొన్న విస్తీర్ణమునకు సరిపోలడం లేదు, అయితే, పిటిషనర్ తండ్రి యొక్క వినతిపత్రములో ఆస్తిని 3/A, అంజనమ్మ కాంపౌండ్ గా పేర్కొన్నారు. అంతేకాకుండా, ఇదే అంశంపై GLR సర్వే నంబరు 481/247 పికెట్లో H.No 95/Aగా పేర్కొనడం ద్వారా, విభజన కోసం O.S.No 138/2018లో దావా వేశారు మరియు ఇది పెండింగ్లో ఉంది.

c) ఇంకా, పిటిషనర్ సమర్పించిన దరఖాస్తు W.P.No.22331/ 2014 లో ఈ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులకు అనుగుణంగా లేదని, పిటిషనర్ తండ్రిని ఉద్దేశించి 28.05.2014 తేదీన రాసిన లేఖలో రెండో ప్రతివాది లేవనెత్తిన అభ్యంతరాలను పిటిషనర్ పాటించలేదని పేర్కొంది. 2వ ప్రతివాది యొక్క రికార్డుల ప్రకారం, H.No.3, పికెట్ ను B-3 గా పాత గ్రాంట్ గా వర్గీకరించబడింది మరియు భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వ శాఖలో యాజమాన్య హక్కులు కలిగి ఉంది మరియు ఇది 2వ ప్రతివాది నిర్వహణలో ఉంది.

d) <u>అందువల్ల, పైన పేర్కొన్న వాస్తవాల దృష్ట్యా మరియు ఇంటి నెంబరు 3, 4 మరియు 14 మరియు పికెట్ కోట భవనము నిర్మించిన హౌస్ నెంబరు 95/A ఉన్న మొత్తం ఆస్తి 1వ ప్రతివాది ఆస్తి అని, ఇది 2 ప్రతివాది బోర్డు నిర్వహణలో ఉందని, ప్రకటన దృష్ట్యా GLR రిజిస్టర్లో పిటిషనర్ పేరును చేర్చాలని ప్రతివాదులను ఆదేశించే హక్కు పిటిషనర్ తండ్రికి గానీ, పిటిషనర్కు గానీ లేదు.</u>

e) <u>దానితో పాటు, భవనం ప్రణాళిక మంజూరు కోసం పిటిషనర్ తండ్రి సమర్పించిన ప్రణాళికను పరిగణనలోకి తీసుకోలేమని, ఎందుకంటే, అతను పేర్కొన్న ఆస్తి, సంబంధిత ఆస్తి యొక్క స్వాధీనపు హక్కుదారుగా కలిగినట్టు నమోదు చేయబడలేదు. అంతేకాకుండా, పిటిషనర్ తండ్రి</u>

నిర్మాణాన్ని చేపట్టాలని ప్రతిపాదించిన స్థలం యొక్క ప్రాంతం రికార్డుతో సరిపోలడం లేదు. అందువల్ల, రిట్ పిటిషన్ అర్హతలు లేనిది మరియు కొట్టివేయబడటానికి బాధ్యత వహిస్తుంది.

చర్చ మరియు ముగింపు:

5. గతంలో పిటిషనర్ దాఖలు చేసిన WP.No.22331/2014లో 19.12.2018 తేదీనాటి ఈ కోర్టు ఉత్తర్వులను క్షుణ్ణంగా పరిశీలిస్తే, భవన నిర్మాణ అనుమతుల మంజూరు కోసం పిటిషనర్ పెట్టుకొన్న దరఖాస్తును తిరస్కరిస్తూ 28.05.2014 తేదీన 2 వ ప్రతివాది జారీ చేసిన ప్రొసీడింగ్స్ ను సవాలు చేస్తూ పిటిషనర్ ఈ రిట్ పిటిషన్ దాఖలు చేసినట్లు స్పష్టమవుతోంది, ఈ లేఖ 2వ ప్రతివాదికి మరియు పిటిషనర్ కు మధ్య ఉత్తరప్రత్యుత్తరాలు మాత్రమేనని మరియు ఇది పిటిషనర్ యొక్క దరఖాస్తును తిరస్కరిస్తూ వచ్చిన ఉత్తర్వులు కాదని పేర్కొంటూ, పేర్కొన్న రిట్ పిటిషన్‌ను ఈ కోర్టు పరిష్కరించింది మరియు కొన్ని అభ్యంతరాలను పాటించాలని మరియు ప్రణాళికను తిరిగి సమర్పించాలని పిటిషనర్ ను ఆదేశించింది. ఈ కోర్టు తన 19.12.2018 తేదీనాటి పేర్కొన్న ఉత్తర్వులలో W.P.No.22331/2014ను నిర్వహించదగినది కాదని గమనించి, మారిన పరిస్థితుల దృష్ట్యా అన్ని సంఘటనలను 2వ ప్రతివాది దృష్టికి తీసుకురావడం ద్వారా సంబంధిత పత్రాలన్నింటిని జతచేస్తూ, తాజాగా వినతిపత్రాన్ని దాఖలు చేయడానికి పిటిషనర్ కు స్వేచ్ఛనిచ్చింది మరియు అటువంటి వినతిపత్రముపై 2 వ ప్రతివాది దీనిని పరిగణనలోకి తీసుకొని తగిన ఉత్తర్వులను జారీ చేయాలి.

6. పిటిషనర్ యొక్క నిర్దిష్ట కేసు ఏమిటంటే, 19.12.2018 తేదీన W.P.No.22331/2014లో జారీ చేసిన ఈ కోర్టు ఆదేశాలకు అనుగుణంగా, పిటిషనర్ యొక్క తండ్రి అన్ని అభ్యంతరాలకు అనుగుణంగా ప్రణాళికను తిరిగి సమర్పించారని, పిటిషనర్ తండ్రి పేరు GLR రిజిస్టర్లో

ప్రతిబింబించలేదని, కాబట్టి, అనుమతి ఇవ్వలేమని పేర్కొంటూ 2వ ప్రతివాది దానిని తిరిగి ఇచ్చారు. ప్లాట్ No.3/A, పికెట్, సికింద్రాబాద్ లోని భూమికి సంబంధించి ఎటువంటి హక్కు లేని ఏ .కాంతమ్మ పేరుతో ఇక్కడ పిటిషనర్ యొక్క తాతకు చెందిన ప్లాట్ No.3/A కు సంబంధించి తప్పుడు నమోదు ఉన్న GLR రిజిస్టర్ రికార్డుల సవరణ కోసం పిటిషనర్ యొక్క తండ్రి అధికారులను ఒప్పించాడు. కాబట్టి, సికింద్రాబాద్, పికెట్ లో ఉన్న ప్లాట్ నెం.3/Aలోని H.No.3 & 4లకు సంబంధించి GLR రిజిస్టర్ లో పిటిషనర్ పేరును చట్టప్రకారం చేర్చేలా ప్రతివాదులను ఆదేశించాలని కోరుతూ, పిటిషనర్ ప్రస్తుత రిట్ పిటిషన్ దాఖలు చేశారు.

7. పేరా 2లో 2వ ప్రతివాది తరపున దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్ లో పిటిషనర్ W.P.No.22331/2014లో ఈ కోర్టు ఆదేశించిన విధంగా GLRలో నమోదైన ప్రాంతంలో వాస్తవ స్థల వైశాల్యంతో సహా అన్ని పరిస్థితులు మరియు మారిన పరిస్థితులతో సహా ఎటువంటి స్వతంత్ర దరఖాస్తును సమర్పించలేదని స్పష్టముగా తెలుస్తుంది మరియు 02.03.2021 న 2వ ప్రతివాదికి 539 చదరపు గజాల భూమిపై హక్కును కోరుతూ ఒక వినతి పత్రాన్ని సమర్పించారు, ఇది H.No.4 యొక్క GLR లో పేర్కొన్న విస్తీర్ణముతో సరిపోలడం లేదు, అయితే, పిటిషనర్ తండ్రి యొక్క వినతిపత్రములో ఆస్తిని 3/A, అంజనమ్మ కాంపౌండ్ గా పేర్కొన్నారు.

8. అదే సంబంధిత ఆస్తికి సంబంధించి 1వ అదనపు ప్రధాన న్యాయమూర్తి, సిటీ సివిల్ కోర్టు, సికింద్రాబాద్ కోర్టులో విభజన కోసం O.S.No.138/2018లో దావా దాఖలయిందని, ప్రతివాది నెం.2 దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్ లోని పేరా 2 లో పిటిషనర్ యొక్క తండ్రిని ప్రతివాది నెం.34గా ప్రత్యేకముగా పేర్కొన్నారు, ఈ వాజ్యం తీర్పు కోసం పెండింగ్లో ఉంది.

9. ప్రతివాది నెం.2 తరఫున దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్ లోని పేరా 6(4)లో, పిటిషనర్ యొక్క తండ్రి O.S. No.981/1982లో శ్రీమతి లక్ష్మీ బాయి (అలియాస్ రాధా బాయి), W/o ఓం రావు అనే వ్యక్తి దాఖలు చేసిన దావాలో పిటిషనర్ తండ్రిని ప్రతివాది నెం.5గా చేర్చారని పేర్కొన్నారు, అతను మరెవరో కాదు, రిట్ పిటిషనర్ యొక్క తండ్రి సోదరుడే, 23.11.1998న 2వ ప్రతివాది బోర్డుకు ఒక వినతిపత్రం సమర్పించారు, దాని ప్రకారం, ఆమె, పికెట్ లోని H.No.3Aకు సంబంధించి 3వ అదనపు న్యాయమూర్తి, సిటీ సివిల్ కోర్టు, సికింద్రాబాద్ నుండి O.S.No.981/1982లో 29.09.1984 తేదీన డిక్రీని పొందానని, ఆ ఆస్తి పీఎం.గురుస్వామి నాయుడు వాటాకు చెందిందని పేర్కొన్నారు మరియు అతను ఆ ఆస్తిని పరిష్కార దస్తావేజు నెం.68/1945 ద్వారా శ్రీమతి లక్ష్మీ బాయి కి ఆస్తిని బదలాయించారు, తద్వారా, ఆమె చెప్పిన ఆస్తికి సంపూర్ణ యజమాని అయ్యింది మరియు ఆమె H.No.3A, పికెట్ యొక్క ఏకైక సంపూర్ణ యజమాని అని ప్రకటిస్తూ ఒక డిక్రీని కూడా పొందింది మరియు చెప్పిన తీర్పు కారణంగా, ఆమె కాంటోన్మెంట్ రికార్డులలో తన పేరును సంపూర్ణ యజమానిగా మార్చమని 2 వ ప్రతివాది బోర్డును అభ్యర్థించింది.

10. ప్రతివాది నెం.2 దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్ లోని 9వ పేరాలో ప్రత్యేకముగా ఈ క్రింది విధంగా పేర్కొనబడింది. :

> "9. పిటిషనర్ కోరిన విధంగా ఉపశమనం పొందడానికి అర్హుడు కాదు మరియు అంతేకాక, పిటిషనర్ సమర్పించిన దరఖాస్తులో W.P.No.22331/2014లో ఈ కోర్టు ఆదేశించిన విధంగా పొందుపరచాల్సిన అన్ని వాస్తవిక అంశాలు లేవు.

11. కేసు యొక్క పైన పేర్కొన్న వాస్తవ పరిస్థితులు మరియు ప్రతివాది నెం.2 తరపున దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్ లోని పేరా 2, పేరా 6(4) మరియు పేరా 9 వద్ద 2వ ప్రతివాది తీసుకున్న నిర్దిష్ట వైఖరిని పరిగణనలోకి తీసుకొని, పిటిషనర్ 19.12.2018 తేదీన W.P.No.22331/2014లో జారీ చేసిన మునుపటి ఆదేశాలను పాటించకపోతే, ప్రతివాదులు పిటిషనర్ యొక్క ఫిర్యాదును ప్రస్తుత రిట్ పిటిషన్ లో పేర్కొన్నట్లుగా పరిగణించలేరని ఈ కోర్టు అభిప్రాయపడింది. ఈ పరిశీలనలతో రిట్ పిటిషన్ పరిష్కరించబడింది. అయితే, ఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వు ఉండవు.

ఈ రిట్ పిటిషన్ లో పెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లు, ఏవైనా ఉంటే, అవి ముగించివేయబడతాయి.

★★★